


EVENING EDITION

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

4PM
www.suryaa.com
శనివారం
21-12-2024
పేజీలు: 02




## హైకోర్టులో మోహన్‌బాబుకు రిలీఫ్

నటుడు మోహన్‌బాబుకు ఢిల్లీ హైకోర్టు రిలీఫ్ ఇచ్చింది. ఆయన పేరు, ఫొటో, వాయిస్‌ను సోషల్ మీడియా ఖాతాలు, AI బాట్స్, వెబ్‌సైట్స్ వాడొద్దని సూచించింది. తన వ్యక్తిగత హక్కుల్ని రక్షించాలని కోరుతూ మోహన్‌బాబు ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా కోర్టు ఈ మేరకు వ్యాఖ్యానించింది. అనుమతి లేకుండా మోహన్‌బాబుకు సంబంధించినవేవీ వాడరాదని, ఆయన కంటెంట్‌ను గూగుల్ తొలగించాలని స్పష్టం చేసింది.



## కేటీఆర్‌పై మరో కేసు

మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై మరో కేసు నమోదైంది. తాజాగా కేటీఆర్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) కేసు నమోదు చేసింది. ఫార్ములా ఈకార్ రేసు కేసులో హైకోర్టులో కేటీఆర్‌కు కాస్త ఊరట లభించినప్పటికీ, తాజాగా మనీలాండరింగ్ కింద కేసు నమోదు చేసింది ఈడీ. ఏ1గా కేటీఆర్ పేరు చేర్చిన ఈడీ, ఏ2గా అప్పటి మున్సిపల్ ముఖ్య కార్యదర్శి అరవింద్ కుమార్, ఏ3గా హెచ్ఎండీఏ అధికారి బీఎల్ఎన్ రెడ్డి పై కేసులు నమోదు చేసింది. తెలంగాణ ఏసీబీ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసినట్లు ఈడీ పేర్కొంది.  ఈ మేరకు ఇప్పటికే తెలంగాణ ఏసీబీకి లేఖ రాశారు ఈడీ అధికారులు. కేటీఆర్‌పై నమోదైన కేసు వివరాలు ఇవ్వాలని కోరారు. ఎఫ్ఐఆర్ కాపీతోపాటు హెచ్ఎండీఏ అకౌంట్ నుంచి ఎంత మొత్తం బదిలీ చేశారో వంటి వివరాలు ఇవ్వాలంటూ ఈడీ కోరింది. ప్రస్తుత హెచ్ఎండీఏ కమిషనర్ దాన కిశోర్ ఫిర్యాదు కాపీ కూడా పంపాలని ఈడీ కోరింది. ఏయే తేదీల్లో లావాదేవీలు జరిగాయో ఆ వివరాలు కూడా చెప్పాలని ఈ లేఖలో ఈడీ కోరింది. ఈ క్రమంలో ఈడీ కేసు నమోదు చేసింది.

# మాజీ క్రికెటర్ రాబిన్ ఉతప్పపై అరెస్ట్ వారెంట్



మాజీ క్రికెటర్ రాబిన్ ఊతప్పకు అరెస్టు వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు పీఎఫ్ ఇచ్చే అంశంలో అతను మోసానికి పాల్పడినట్లు తేలింది. అతనికి చెందిన బట్టల కంపెనీలో పనిచేస్తున్న ఉద్యోగుల ఖాతాల్లోకి పీఎఫ్ జమ చేయలేదు. అయితే 27వ తేదీ వరకు అతని టైం కల్పించారు. ఒకవేళ 24 లక్షల బకాయి చెల్లించకుంటే అతన్ని అరెస్టు చేసే అవకాశాలు ఉన్నాయి. బెంగుళూరుకు చెందిన సెంటౌరస్ లైఫ్ స్టయిల్ బ్రాండ్స్ కంపెనీలో డైరెక్టర్‌గా ఉన్నాడు. ఆ కంపెనీ సుమారు 24 లక్షలు చెల్లించాల్సి ఉంది. కానీ ఆ డబ్బులు అతను చెల్లించలేదని ప్రాంతీయ పీఎఫ్ కమీషనర్ సదాక్షరి గోపాల్ రెడ్డి తన అరెస్టు వారెంట్‌లో పేర్కొన్నారు. డిసెంబర్ నాలుగవ తేదీన ఆ వారెంట్ జారీ చేశారు. ఉద్యోగులకు చెందిన పీఎఫ్ అమౌంట్‌ను విత్‌డ్రా చేసినట్లు ఊతప్పపై ఆరోపణలు ఉన్నాయి. అయితే అతను ఉద్యోగుల అకౌంట్లలోకి నిధులను డిపాజిట్ చేయాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. పేద కార్మికుల పీఎఫ్ అకౌంట్లను సెటిల్ చేయని ఊతప్పను అరెస్టు చేయాలని లేఖలో కోరారు.

భారత జట్టు తరపున 59 అంతర్జాతీయ మ్యాచ్‌లను ఆడాడు. ఐపీఎల్‌లో అతను పాపులర్ ప్లేయర్. ఇంటర్నేషనల్ కెరీర్‌లో ఊతప్ప 1183 రన్స్ చేశాడు.



## రూ.33,137కోట్లతో అమరావతిలో పనులు

ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో రూ.33,137 కోట్లతో 40కి పైగా పనులు చేపట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం పాలనాపరమైన అనుమతులు జారీ చేసింది. ఇందులో రూ.768 కోట్లతో అసెంబ్లీ, రూ.1045 కోట్లతో హైకోర్టు, రూ.4688.83 కోట్లతో సచివాలయం, హెచ్ఓడీ భవనాలు, టవర్ల నిర్మాణం, మంత్రులు, న్యాయమూర్తులు, కార్యదర్శుల స్థాయి అధికారులకు నివాస భవనాల నిర్మాణం వంటివి చేపట్టనున్నారు.

## నేటితో ముగియనున్న అసెంబ్లీ, మండలి సమావేశాలు

అసెంబ్లీ, మండలి సమావేశాలు ఇవాళ్టితో ముగియనున్నాయి. ఈనెల 9న ప్రారంభమైన సమావేశాలు 16కు వాయిదా పడ్డాయి. 16న తిరిగి ప్రారంభమై నేడు ముగియనున్నాయి. ఈరోజు రైతు భరోసా పథకంపై అసెంబ్లీ, శాసన మండలిలో చర్చించనున్నారు. అనంతరం మంత్రివర్గం విధి విధానాలు ఖరారు చేసి, సంక్రాంతి తర్వాత నుంచి రైతుల ఖాతాల్లో డబ్బులు జమ చేయనున్నట్లు తెలుస్తోంది.

# పటాన్‌చెరులో భారీగా డ్రగ్స్ స్వాధీనం



పటాన్‌చెరు పరిధిలో భారీగా డ్రగ్స్ స్వాధీనం చేసుకున్నారు. సుమారు రూ. కోటి విలువైన కిలో ఎండీఎంఏ డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నట్లు పటాన్‌చెరు, యాంటీ నార్కోటిక్స్ పోలీసులు తెలిపారు. డ్రగ్స్‌ను కలిగి ఉన్న ఇద్దరు నిందితులను పటాన్‌చెరు పోలీసులు అరెస్టు చేశారు. నూతన సంవత్సర వేడుకలు సమీపిస్తున్న నేపథ్యంలో డ్రగ్స్ విక్రయాలు జరుపుతున్నట్లు పోలీసులకు పక్కా సమాచారం అందింది. దీంతో దాడులు చేసి పోలీసులు డ్రగ్స్‌ను సీజ్ చేశారు. డ్రగ్ సప్లయర్స్ తమ వ్యాపారాన్ని హైదరాబాద్‌లో నిర్వహించేందుకు కొత్త దారులు ఎంచుకుంటున్నారు. నూతన సంవత్సర వేడుకులు దగ్గర పడుతుండటంతో ముంబై, గోవా, బెంగళూర్ నుంచి డ్రగ్స్ హైదరాబాద్‌కు సరఫరా చేసేందుకు డ్రగ్స్ స్మగ్లర్లు వివిధ రకాలుగా ప్రయత్నిస్తుండగా, వాటిని కస్టమర్లకు విక్రయించి లాభాలు పొందేందుకు డ్రగ్స్ పెడ్లర్స్ యత్నిస్తున్నారు. తాజాగా ఎల్‌జీబీటీక్యూ (లెస్‌బియాన్స్, గే, బైసెక్స్‌వల్, ట్రాన్స్‌జెండర్, ఖ్వీర్) కమ్యూనిటీని టార్గెట్ చేస్తూ డ్రగ్స్ విక్రయించేందుకు ప్రయత్నిస్తూ ఓ డ్రగ్స్ పెడ్లర్ పోలీసులకు పట్టుబడ్డాడు. దీంతో ఈ విషయంపై వెలుగులోకి వచ్చింది.గిరాకీ ఎక్కువగా ఉండటంతో..నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా ఎల్‌జీబీటీక్యూ కమ్యూనిటీ చేసుకోవడానికి వేడుకలు నిర్వహించుకుంటారు. ఆయా వేడుకల్లో డ్రగ్స్ పార్టీలు కూడా జరిగే అవకాశాలుంటాయి. ఈ విషయాలపై పోలీసులు అంతగా ఫోకస్ చేయరు. దీంతో డ్రగ్స్ విక్రయానికి అనువైన ప్రాంతంగా డ్రగ్స్ పెడ్లర్స్ భావిస్తూ ఆ మేరకు తమ ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారు. ముంబై, గోవా, బెంగళూర్ వంటి ప్రాంతాల్లో ఉండే ఈ గ్రూప్‌లకు డ్రగ్స్ సరఫరా చేసే ముఠాలు తాజాగా హైదరాబాద్‌లో ఉండే ముఠాలకు కూడా ఈ ప్లాన్‌లు వివరిస్తున్నట్లు సమాచారం. ఈ గ్రూప్‌లు ఒక్కొక్కటి ప్రత్యేక గ్రూప్‌లుగా ఉండటం, కొన్ని కలిసి ఉండటం, మొత్తం ఒక గ్రూప్‌గా ఉంటూ సమాచారాన్ని మార్పిడి చేసుకుంటుంటారు. న్యూ ఇయర్ వేడుకలకు సంబంధించిన డ్రగ్స్ కావాలంటే ఇప్పటి నుంచి ప్రణాళికలతో ముందుకు సాగాలని ఇరు వర్గాలు భావిస్తుంటాయి. ఇంకా ఒకటి రెండు రోజులు అయ్యిందంటే పోలీసుల నిఘా మరింతగా పెరుగుతుందనే భావన వారిలో ఉన్నది. తాజాగా టీన్యాబ్, నాంపల్లి పోలీసులు ఎండీఎంఏ డ్రగ్స్‌ను ముంబై నుంచి తెచ్చి ఎల్‌జీబీటీక్యూ కమ్యూనిటీకి విక్రయించేందుకు ప్రయత్నిస్తూ అమీర్ అనే వ్యక్తి పట్టుబడ్డాడు. ఈ కేసును లోతైన దర్యాప్తు జరిపితే ఈ వ్యవహారంలో మరింత సమాచారం వస్తుందని పోలీసులు భావిస్తున్నారు.

## 2 రోజుల కువైట్ పర్యటనకు ప్రధాని మోదీ



ప్రధాని మోదీ ఇవాళ రెండు రోజుల కువైట్ పర్యటనకు వెళ్లారు. భారత్, గల్ఫ్ దేశాల మధ్య శాంతి, భద్రత, స్థిరత్వం ముఖ్యమన్నారు. సిరియాలో అసద్ బాషర్ ప్రభుత్వం నిర్వీర్యం కావడం, గాజాలో ఇజ్రాయిల్ దాడులు పెంచిన నేపథ్యంలో.. ప్రధాని మోదీ గల్ఫ్ పర్యటన చేపట్టడం ఆసక్తిని పెంచింది. కువైట్ టాప్ నేతలతో చర్చలు జరపనున్నామని, రెండు దేశాల మధ్య భాగస్వామ్యాన్ని పెంచుకోనున్నట్లు వెల్లడించారు. సుమారు 43 ఏళ్ల తర్వాత భారత ప్రధాని కువైట్ పర్యటనకు వెళ్తున్నారు. రెండు దేశాల మధ్య ఉన్న చరిత్రాత్మక సంబంధాలను గౌరవిస్తున్నట్లు చెప్పారు. వాణిజ్యం అంశంలో 2 దేశాల మధ్య బంధం బలంగా ఉందన్నారు.




# హాట్ లుక్‌లో జాన్వీ

గ్లామర్ డోస్ దట్టించడంలో ముందు వరుసలో ఉండే జాన్వీ కపూర్.. తాజాగా శారీ లుక్స్ పంచుకుంది. ఈ ఫొటోస్ చూసి కుర్రకారు పిచ్చెక్కిపోతున్నారు. హాట్ లుక్స్ తో మజా చేయడంలో జాన్వీ కపూర్ రూటే సపరేటు. సోషల్ మీడియాలో స్టన్నింగ్ లుక్స్ పోస్ట్ చేస్తూ మత్తెక్కించే ఈ ముద్దుగుమ్మ.. తాజాగా చీరకట్టులో కవ్వించింది. దీంతో జాన్వీ షేర్ చేసిన ఈ ఫొటోస్ క్షణాల్లో వైరల్ గా మారాయి.గ్లామర్ డోస్ దట్టించడంలో ముందు వరుసలో ఉండే ఈ భామ.. ఎక్కడా తగ్గేదే లే అంటోంది. అందాల డోస్ పెంచేయడం ఓ వైపు, ట్రెడిషనల్ లుక్స్ తో ఆకట్టుకోవడం మరోవైపు అన్నట్లుగా ముందుకెళ్తోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా శారీ లుక్స్ పంచుకుంది. ఈ ఫొటోస్ చూసి కుర్రకారు పిచ్చెక్కిపోతున్నారు. దివంగత శ్రీదేవి కూతురిగా సినీ ఇండస్ట్రీలోకి అడుగు పెట్టింది జాన్వీ. స్టార్ కిడ్ అనే మార్క్ పెట్టుకొని బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో అలరిస్తోంది.

సూర్య
www.suryaa.com
EVENING EDITION 4PM

# ముఫాసా - ది లయన్ కింగ్ రివ్యూ




ఈ భూమ్మీద ఉన్న విశాల ప్రాంతాల్లో వర్షం చుక్క కూడా చూడని ఓ బీడువాడిన ప్రాంతంలో ముఫాసా ఇంకా తన తల్లిదండ్రులు(సింహాలు) నివాసం ఉంటాయి. అయితే ముఫాసాకి తన తల్లి సింహం చెప్పిన ఓ ప్రత్యేక ప్రాంతం మిలైలేకి వెళ్ళాలి అనుకుంటాడు. కానీ తమ ప్రాంతంలో వచ్చిన ఒక్కసారి వర్షంతో భారీ వరదల మూలాన ముఫాసా తన తల్లిదండ్రులకు దూరం అయ్యిపోతాడు. అలా అక్కడ నుంచి ఎంతో దూరం వెళ్లి మరో ప్రాంతం, జాతి సింహాల దగ్గరకి దారి తప్పుతాడు. అక్కడే పరిచయం అయ్యిన ఓ చిన్న సింహం (టాకా) ముఫాసాని చేరదీసి తన కుటుంబం లోకి తీసుకెళ్తాడు. అక్కడ నుంచి ముఫాసా ప్రయాణం ఎలా సాగింది. తను ఎదుర్కొన్న సవాళ్లు ఏంటి? ఆ జాతి ముఫాసాని చేరదీసిందా లేదా? వారికి మరో జాతి సింహాలు మూలాన వచ్చిన ప్రమాదం ఏమిటి? ఆఖరికి ముఫాసా తన చెప్పిన ప్రాంతానికి చేరుకున్నాడా లేదా? తను ఒక నాయకుడిగా ఎలా మారాడు తన ప్రాణ స్నేహితుడు స్కార్ గా ఎలా మారాడు అనే ప్రయాణమే ఈ సినిమా. డిస్నీ వారి నుంచి వచ్చిన ఫేమస్ కామిక్స్ లో ఈ ది లయన్ కింగ్, జంగిల్ బుక్ లాంటి వాటికి మంచి క్రేజ్ ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. వీటిలో లాస్ట్ గా వచ్చిన సినిమా ది లయన్ కింగ్ మంచి హిట్ అయ్యింది. అయితే దానికి ప్రీక్వెల్ గా వచ్చిన ఈ సినిమాలో కూడా అలరించే అంశాలు కొన్ని ఉన్నాయి. మెయిన్ గా ముఫాసా జర్నీ సినిమాలో ఇంట్రెస్టింగ్ గా ఉంటుంది. తన నైపుణ్యాలు, ఒక నాయకుడిగా ఎలా మారింది అనే ప్రయాణం సినిమాలో డీసెంట్ గా అనిపిస్తుంది. అలాగే ఇతర సింహాలతో పలు పోరాట సన్నివేశాలు సాలిడ్ గా ఉన్నాయి. అలాగే ముఫాసా సింహం పాత్రకి సూపర్ స్టార్ మహేష్ బాబు ఇచ్చిన వాయిస్ ఓవర్ మంచి ప్లస్ అని చెప్పాలి. సన్నివేశాలకు తగ్గట్టుగా మహేష్ పలికించిన డైలాగ్ లు ఆ ముఫాసా సింహానికి పర్ఫెక్ట్ గా సెట్ అయ్యినట్టుగా కనిపిస్తాయి. అలాగే బ్రహ్మానందం, ఆలీల డబ్బింగ్ లో సాగే టిమోన్ అండ్ పుంబాపై పలు కామెడీ సీన్స్ కొంచెం నవ్వు తెప్పిస్తాయి. అలాగే లైవ్ మోషన్ కాప్చర్ లో తీసిన ఈ సినిమాలో విజువల్స్ ఎంతో గ్రాండ్ గా చూసేందుకు అందంగా నాచురల్ గా కనిపిస్తాయి. నిజానికి ఈ కథ ఎన్నో ఏళ్ల కిందిదే కావచ్చు కానీ మనకి ఇప్పుడున్న జనరేషన్ లో ఎన్నో సినిమాలు చూసిన వారికి మాత్రం చాలా రొటీన్ అండ్ రెగ్యులర్ గా అనిపిస్తుంది అని చెప్పక తప్పదు. ఇంకా దీనికంటే ముందు వచ్చిన లయన్ కింగ్ లో ఉన్నంత ఎంటర్టైన్మెంట్ పాళ్లు కూడా ఈ సినిమాలో లోపించాయి. టిమోన్, పుంబా ట్రాక్‌కి ఇంకా మంచి ఫన్ సన్నివేశాలు ఏమన్నా పెట్టి ఉండుంటే బాగుండు అనిపిస్తుంది.

అలాగే ఈ సినిమాలో మహేష్ తో పాటుగా యువ నటుడు సత్యదేవ్ కూడా డబ్బింగ్ చెప్పాడు కానీ తెలుగులో మాత్రం డబ్బింగ్ విలువలు బాగోలేవో లేక తానే మాడ్యులేషన్ మార్చి చెప్పాడో కానీ.. చాలా సీన్స్ లో ఈ గొంతు తనదే అని అర్ధం కాదు. అలాగే పోరాట సన్నివేశాలు లాంటివి ఇంకొంచెం అగ్రెసివ్ గా మాంచి హై మూమెంట్స్ ఇచ్చేలా కూడా డిజైన్ చేసి ఉంటే బాగుండేది. ఇలా చాలా కోణాల్లో ఆడియెన్స్‌ని థ్రిల్ చేసే స్కోప్‌ని మేకర్స్ మిస్ చేసినట్లు అనిపిస్తుంది. సినిమాలో సందర్భానుసారంగా వచ్చే పాటలు కూడా ఒకింత బోర్ ఫీల్ కలిగిస్తాయి. హాలీవుడ్ సినిమాల్లో నిర్మాణ విలువలు ఏ రేంజ్ లో ఉంటాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు. అలాగే గత సినిమాకి కూడా చాలా నాచురల్ విజువల్స్ గ్రాఫిక్స్ రూపేణా చూపించారు కానీ ఇప్పుడు సినిమాలో మాత్రం కొన్ని సీన్స్ లో గ్రాఫిక్స్ వర్క్ అంత నాచురల్ గా కనిపించలేదు. మిగతా సీన్స్ అంతా చాలా అందంగా ఉన్నాయి. అలాగే మ్యూజిక్ బాగానే ఉంది. సినిమా ఫోటో రియలిస్టిక్ లోనే కాబట్టి దర్శకుడు, సినిమాటోగ్రఫర్ ల విజన్ కి తగ్గట్టుగా చూపించిన పలు విజువల్స్ వావ్ అనిపిస్తాయి. ఎడిటింగ్ బానే ఉంది. తెలుగు డబ్బింగ్ విలువలు బాగున్నాయి. ఇక దర్శకుడు బ్యారీ జెన్‌కిన్స్ విషయానికి వస్తే.. ముఫాసా — ది లయన్ కింగ్ కథని బాగానే అడాప్ట్ చేసుకున్నారు కానీ ఇది ఇంకా ఎంగేజింగ్ గా తెరకెక్కించి ఉంటే బాగుండేది. మరిన్ని ఎంటర్టైనింగ్ ఎలిమెంట్స్ జోడించి అలాగే యాక్షన్ మూమెంట్స్ ని కూడా ఇంకా బలంగా ప్రెజెంట్ చేసి ఉండుంటే ఒక ప్యాకెడ్ ఎంటర్టైనర్ లా ఇది నిలిచేది. ఇక మొత్తంగా చూసినట్టు అయితే మంచి అంచనాలు నడుమ వచ్చిన ఈ "ముఫాసా — ది లయన్ కింగ్" చిత్రం అంచనాలు పూర్తి స్థాయిలో అందుకోలేదు అని చెప్పక తప్పదు. మహేష్ డబ్బింగ్ తెలుగు వెర్షన్ లో బాగా ప్లస్ కాగా కొన్ని గ్రాండ్ విజువల్స్ అవీ పిల్లల వరకు కొంతమేర అలరించవచ్చు కానీ ఇంకా కథనం మంచి ఎంటర్టైనింగ్ గా గ్రిప్పింగ్ గా ఉండుంటే బాగుండేది. వీటితో ఈ చిత్రాన్ని చాలా తక్కువ అంచనాలు పెట్టుకొని ట్రై చేస్తే మంచిది.



## చలికాలంలో చన్నీటితో స్నానం చేస్తే..


చలికాలంలో చాలామంది వేడి నీటితో స్నానం చేసేందుకే ఇష్టపడతారు. కానీ చన్నీటితో చేస్తే ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. చన్నీటి స్నానం వల్ల శరీరంలో రోగనిరోధకశక్తి పెరుగుతుంది. కండరాలు బలంగా మారుతాయి. చర్మం మెరిసిపోతుంది. మెదడు చురుగ్గా పనిచేస్తుంది. ఒత్తిడి తగ్గి రిలాక్స్ ఫీల్ అవుతారు. ఆరోగ్యం బాగాలేని వారు చల్లని నీటికి బదులు వేడి నీటితోనే స్నానం చేయడం బెటర్.

## శబరిమలకు పోటెత్తిన భక్తులు

కేరళలోని ప్రసిద్ధ శబరిమల అయ్యప్ప ఆలయానికి భక్తులు పోటెత్తారు. నిన్న ఒక్కరోజే 96వేలకు పైగా భక్తులు అయ్యప్పస్వామిని దర్శించుకున్నారు. మండల పూజ నేపథ్యంలో భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉండటంతో ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. నవంబర్ 16న ప్రారంభమైన మండల పూజ సీజన్, డిసెంబర్ 26న సన్నిధానంలో జరిగే ప్రత్యేక పూజతో ముగియనుంది. డిసెంబర్ 22 నుంచి రోజుకు లక్షకు పైగా భక్తులు రావొచ్చని అంచనా వేస్తున్నారు.

## ఏపీలో పోలీస్ ఉద్యోగాల భర్తీ త్వరలోనే

పోలీసు, జైళ్లు, న్యాయశాఖలో ఖాళీల భర్తీకి చర్యలు తీసుకుంటామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు. అన్ని శాఖలు సమర్థంగా పనిచేసేలా తమ ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని చెప్పారు. అటు ప్రత్యేక, ఫాస్ట్‌ట్రాక్, ఏసీబీ కోర్టుల ద్వారా మహిళలకు సత్వర న్యాయం అందించేలా న్యాయవ్యవస్థను రూపొందిస్తామని చెప్పారు.






## క్రిస్మస్ మార్కెట్‌లోకి దూసుకెళ్లిన కారు..

### ఇద్దరు మృతి, 60 మందికి గాయాలు

జర్మనీలో ఓ డాక్టర్ బీభత్సం సృష్టించారు. మాగ్డేబర్గ్‌లో ఏర్పాటు చేసిన క్రిస్మస్ మార్కెట్‌లోకి కారుతో దూసుకెళ్లారు. దీంతో చిన్నారి సహా ఇద్దరు మరణించారు. 60 మందికిపైగా గాయపడ్డారు. వారిలో 15 మంది పరిస్థితి విషమంగా ఉందని అధికారులు తెలిపారు. ప్రమాదానికి కారణమైన డాక్టర్‌ను (50) అదుపులోకి తీసుకున్నామని, అతడు సౌదీ అరేబియాకు చెందిన వాడని జర్మన్ సాక్సోనీ-అన్హాల్ట్ రాష్ట్ర మినిస్టర్ ప్రెసిడెంట్ (ముఖ్యమంత్రి) ప్యూర్ హాసెలాఫ్ చెప్పారు. ఆయన 2006 నుంచి జర్మనీలో నివాసం ఉంటున్నారని, వైద్యుడిగా సేవలు అందిస్తున్నారని వెల్లడించారు.కాగా, నిందితుడు రెంట్‌కు తీసుకున్న కారుతో ఉద్దేశపూర్వకంగానే మార్కెట్‌లోకి దూసుకొచ్చినట్లు తెలుస్తున్నది. మార్కెట్లోకి అత్యంత వేగంతో దూసుకుడంతో ప్రమాద తీవ్రత అధికంగా ఉందన్నదని అధికారులు వెల్లడించారు. క్షతగాత్రుల్లో 15 మంది పరిస్థి విషమంగా ఉండగా, మరో 37 మంది తీవ్రంగా గాయపడ్డారని, 16 మందికి స్వల్పంగా దెబ్బలు తగిలాయన్నారు.

## స్వీట్ షాపులోకి దూసుకెళ్లిన డీసీఎం.. ముగ్గురు దుర్మరణం

నల్లగొండ జిల్లా దేవరకొండలో రోడ్డు ప్రమాదం జరిగింది. శనివారం తెల్లవారుజామున దేవరకొండ శివార్లలోని పెద్ద దర్గా వద్ద వేగంగా దూసుకొచ్చిన డీసీఎం అదుపుతప్పి స్వీట్ షాప్‌లోకి దూసుకెళ్లింది. దీంతో ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాలను దేవరకొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. మృతులను అబ్దుల్ ఖాదర్, హాజీ, నబీనగా గుర్తించారు. అతివేగం, డ్రైవర్ నిద్రమత్తే ప్రమాదానికి కారణంగా తెలుస్తున్నది. కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.




## టవరెక్కిన మాజీ హోంగార్డు


హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియం వద్ద మాజీ హోమ్ గార్డు వీరంజనేయులు హల్‌చల్ చేశారు. రోడ్డుమీద పడ్డ తమ జీవితాలను ఆదుకోవాలని సెల్‌ఫోన్ టవరెక్కి మాజీ హోమ్ గార్డు వీరంజనేయులు ఇవాళ(శనివారం) ఆందోళనకు దిగారు. ఉమ్మడి రాష్ట్రంలో విధులు నిర్వహించానని చెప్పారు. ఉమ్మడి రాష్ట్రంలో అన్యాయంగా 250మంది హోమ్ గార్డులను తొలగించినందుకు టవర్ ఎక్కి హోంగార్డు నిరసన తెలిపాడు. 10సంవత్సరాల పాటు విధులు నిర్వహించామని అన్నారు. అప్పట్లో అన్ని డిపార్ట్మెంట్‌లలో విధులు నిర్వహించినట్లు చెప్పారు. అప్పట్లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నామని అప్పటి ప్రభుత్వం తమపై కక్షగట్టి విధుల నుంచి తొలగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు గుర్తింపుగా సర్టిఫికెట్స్, బాంక్ అకౌంట్స్, హెల్త్ కార్డ్స్ ఉన్నాయనే తెలిపారు. అధికారంలోకి రాగానే తమను విధుల్లోకి తీసుకుంటామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,సంవత్సరం గడుస్తున్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. హైదరాబాద్‌లో పలు పోలీస్టేషన్లలో విధులు నిర్వహించానని ఆంజనేయులు వివరించారు. తమ గురించి అస్సాంబ్లీలో చర్చించి తొలగించిన 250మంది హోంగార్డులను విధుల్లోకి తీసుకొని తమను ఆదుకోవాలని వీరంజనేయులు తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఎల్పీజీ ట్యాంకర్ పేలుడు ఘటనలో 14కు పెరిగిన మృతుల సంఖ్య..

### 30 మంది పరిస్థితి విషమం



జైపూర్‌లో ఘోర ప్రమాదం చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఎల్పీజీ ట్యాంకర్ ట్రక్కును ఢీ కొట్టింది . ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. శనివారం ఉదయానికి మృతుల సంఖ్య 14కి చేరినట్లు డీసీపీ అమిత్ కుమార్ తెలిపారు. శుక్రవారం ఉదయం జైపూర్-అజ్మీర్ రహదారిలో ఈ ప్రమాదం జరిగిన విషయం తెలిసిందే. ఎల్పీజీ ట్యాంకర్ ట్రక్కును ఢీ కొనడంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. సుమారు 37 వాహనాలు మంటల్లో కాలిపోయాయి. ఈ ప్రమాదంలో 80 మందికిపైగా గాయపడ్డారు. అందులో 30 మంది పరిస్థితి విషమంగా ఉన్నట్లు డీసీపీ తెలిపారు. మరోవైపు చనిపోయినవారి కుటుంబాలకు రాజస్థాన్ సర్కారు రూ.5 లక్షలు, ప్రధాని తన జాతీయ సహాయ నిధి తరపున రూ.2 లక్షలు ఆర్థిక సాయం ప్రకటించాయి. గాయపడిన వారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.1 లక్ష, ప్రధాని సహాయ నిధి రూ.50 వేలు పరిహారంగా ఇస్తామని తెలిపాయి.



## ఈషా హాట్ ట్రీట్

బాలీవుడ్ నటి ఈషా గుప్తా బోల్డ్ లుక్స్‌కి ప్రత్యేకించి ఫాలోయింగ్ ఉంది. సోషల్ మీడియాల్లో ఈ బ్యూటీ నిరంతర ఫోటోషూట్లకు జనాదరణ అసాధారణం. తాజాగా రేసీ ఫోటోషూట్ నుండి రకరకాల భంగిమల్లో ఫోజులిచ్చిన ఇషా గుప్తా. ఫోటో లీక్‌లతో ఇంటర్నెట్‌ను షేక్ చేస్తోంది. 38 ఏళ్ల ఇషా హాట్ ఇమేజెస్ బంచ్ ని పోస్ట్ చేసింది. ఈ ఫోటోషూట్ లో పాస్టెల్ నియాన్ గ్రీన్ ప్యాంట్‌సూట్- స్ట్రాప్‌లెస్ టాప్ లో ఇన్నర్ అందాలు వెదర్ ని హీటెక్కిం చాయి. దీనికి హాయ్ అని సింపుల్ క్యాప్షన్ ఇచ్చింది ఈషా.